
మారుతి జిప్సీ జీప్ పూలరథంలా సాగిపోతూవుంది. నేను క్రొత్తగా డ్రైవింగు నేర్చుకున్నానేమో, ఎన్ని గంటలు డ్రైవు చేసినా అలసటాలేదు, ఆయాసమూ లేదు.

వెనుక సీట్లో బాబాయి, పిన్నీ, దూర దూరంగా చెరో కిటికీలోనుంచి చూస్తూ కూర్చున్నారు.

బాబాయి, ఆర్టీలరీలో మేజర్— నెం.2 రాజపుత్ర రెజిమెంటు అనుకుంటా. అలా అని ఆయన రాజస్థానీ కాదు. మన ఆంధ్రానే.



# పరశురాముడు

## గంటి రమాదేవి

పిన్ని పేరు రేణుక. మా వూరే... చిన్నప్పుడు స్కూలుకెళ్ళేటప్పుడు చూసేవాణ్ని. ఆవిడ కాలేజీకి వెడుతూవుండేది. మా పెద్దన్నయ్య క్లాస్‌మేటు గ్రాడ్యుయేషన్‌లో. ఆవిడ మా పిన్ని అవుతుందని మాకు అప్పుడు తెలీదు.

మా పిన్ని మావూరు వచ్చినప్పుడు మాతో సమానంగా ఆడేది— పాడేది. మా క్లాసుమేట్స్, నీరజ, పద్మప్రియ, చంద్రకిరణ, కంపెనీకన్న మా పిన్ని కంపెనీ అంటే నాకు చాలా ఇష్టం. ఆటలో గెలిచినా ఓడినా అదే చిరునవ్వు.

పిన్ని చాలా అందంగా వుంటుందని నా అభిప్రాయం. అందంకంటే ఆమె తీసుకునే జాగ్రత్తల వల్ల ఆరోగ్యం, ఆరోగ్యం వల్ల కలిగే ఆకర్షణ బావుంటాయి. ఆవిడెప్పుడూ, జిడ్డు ఓడుతూన్న ముఖంతో వుండగా చూడలేదు.

గ్రాడ్యుయేషన్ పరీక్షలు అయిపోగానే, సెలవులలో ఢిల్లీలో గడుపుతానని, మా నాన్నకి చెప్పి రైలెక్కాను.

మా అన్నయ్యలిద్దరికీ పెళ్ళిళ్ళయిపోయాయి. మా వదినలు ఎప్పుడూ నాతో ముభావంగా వుండేవారు.

జీపులో సిమ్లా వెళ్ళాం ఢిల్లీ నుంచి. వెళ్ళేటప్పుడు జీపు బాబాయే నడిపాడు. చండీగఢ్ నుండి 'కల్‌కా' వెళ్ళేటప్పుడు ఓ అరగంట నాకిచ్చాడు. రైలులో ఢిల్లీ నుంచి దాదాపు పది గంటల ప్రయాణం. మేము ఎనిమిది గంటల్లో అక్కడికి వెళ్ళాము జీపులో.

మొత్తం ప్రయాణంలో నేను ఒక విషయం గురించి వ్యాకుల పడుతూవున్నాను. పిన్నిలో మునపటి ఉత్సాహం లేదు. చాలా ఉదాసీనంగా, డల్‌గావుంది.

నేను రావడం ఇష్టం లేదా?

సిమ్లాలో మూడు రోజులుండి తిరుగు ప్రయాణం మొదలుపెట్టాం. 'కుమల్ హట్టి' రాగానే దక్షిణానికి తిరిగింది మా జీపు. పశ్చిమ హిమాలయాల 'ఫుట్ హిల్స్' చూడాలని మా అన్వేషణ. తొందరగా సిమ్లా, సిమ్లానిండా కిటకిటలాడే టూరిస్ట్‌లు రొద, గొడవ, గ్రైండ్ల గోల నుండి ప్రశాంత వాతావరణంవైపు సాగిపోయాం.

పిన్ని ఎందుకు డల్‌గావుంది!

చూచాయగా గుర్తుకొచ్చింది!!

సర్‌హాన్ రాగానే చిన్న సెలయేరు— ఆ సెలయేరుకు ఆనుకునే రోడ్డు. మా జిప్సీ జీపు చాలా చక్కగా వుంది ఆ అడవిలో ప్రయాణానికి. అక్కడ నుండి ఎత్తయిన రోడ్డు కొండ ఎక్కుతోంది. కొనిఫర్ వృక్షాల సముదాయం నుండి కట్ చేసుకుంటూ మేం పోతూవున్నాం. కొన్ని నిమిషాలు — దాదాపు గంటసేపు, ఆ రోడ్డులో మా జీపు తప్ప ఏదీ కనపడలేదు.

ఆ నిశ్శబ్ద వాతావరణంలో, 'డగ్—డగ్—డగ్—' మని చేసే మా జీపు శబ్దం తప్ప!



5,000 అడుగులలో వున్న శిఖరాగ్రం చేరుకున్నాం. అక్కడి దృశ్యం చూసి అవాక్కయి, అప్రయత్నంగా జీపు ఆపేసాను.

బాబాయి సీతారాం, పిన్ని రేణుక బయటకు వచ్చారు.

"పరశూ! ఎందుకు ఆపావురా?" అడిగాడు బాబాయి.

"చూడు! బాబాయి! ఎంత అందంగా వుందో ఈ ప్రదేశం!" అన్నాను. పిన్నిలో చూసాను ఏదో కదలిక... కాని ఏదో బాధాకరమైన జ్ఞాపకాలు ఆమె మనోహరమైన ముఖం మీద మెరుపులా మెరిసి మాయమయ్యాయి.

నైరుతి దిక్కుగా హరియానా మైదానాలు. చిన్న చిన్న రిబ్బన్లలా, ఎండకు మెరుస్తున్నాయి. అక్కడి నదులు! హరియానా రైతుల కష్ట ఫలం—దూరంగా, ఆవ, చెరుకు, గోధుమ పైరులు— బ్రష్‌తో పచ్చగా, తెల్ల కాగితం మీద గీసినట్టు.

ఉత్తరాన హిమాలయాలు, మహాదేవుని నివాసం — ఆంజనేయుడు అదృశ్య రూపంలో 'రామ' నామాన్ని నిరంతరమూ బ్రహ్మానందంతో జపించే ప్రదేశం. మనుషులకు కనీకనపడకుండా దోబూచులాడే 'యతి'. అది హరిహరుల నివాసము. దేవతల నిజగృహం.

నెమ్మదిగా కొండ దిగింది మా జీపు. మధ్యలో ఎన్నో అనామక గ్రామాలు. పట్టణాలల్లోవుండే ప్రెస్, స్ట్రెయిన్ లేకుండా ప్రశాంతంగా కనపడే మనుషులు. 'జమతా' దాటిన తర్వాత మా ప్రయాణం భూ కేంద్రానికి వెడుతున్నట్టు అధోముఖంగా మొదలయ్యింది. జీపు అనాయాసంగా కిందికి దిగుతోంది.

'గిరి' నది వుపనది గలగలమని పారుతోంది. జీపు ఆ నది రాళ్ళపై నుంచి అవతలి వడ్డుకు సునాయాసంగా చేరింది. వేల బారుగానేవుంది వంతెన. నిజానికి అది నదిలో వేసిన రోడ్. నిరంతరం నీరు ప్రవహించి అది దెబ్బతింది. 'దదాహు' దగ్గర రెండు వుపనదులు కలుస్తాయి.

కొద్ది దూరం ప్రయాణం చేసిన తర్వాత గమ్యస్థానం చేరుకున్నాం.

అది రేణుకా సరస్సు!

అప్పటికే చీకట్లు ముసురుకుంటున్నాయి. జీపు టూరిస్ట్ బంగ్లా ముందు ఆగింది. 'చెక్—ఇన్' చేసాం. బాబాయి రూము ప్రక్కనే నాది.

పిన్ని ఇంకా ముభావంగావుంది.

సామాను దింపుతూవుంటే చూసాను...

బాబాయి తన పిస్తోలు తీసుకు వచ్చాడు!! అది ఫుల్లీ లోడెడ్!!! రాత్రి టూరిస్ట్ శాఖ నిర్వహించే

కేటరింగ్ వింగ్‌లో భోజనం చేసాం. నీట్‌గా చక్కగా వుంది.

ఆ రాత్రి, చిరు చలిలో, అప్పటికప్పుడు వెచ్చగా వేసి ఇస్తున్న చపాతీలు ఎన్ని తిన్నానో గుర్తులేదు— బంగాళాదుంపలు, బఠాణీల కూర... చివరగా పెరుగులో పంచదార వేసి ఇచ్చాడు.

వరండాలో కుర్చీవేసుకు కూర్చున్నాం.

అడవిలో జంతువులూ, కీటకాలూ కూడబలుక్కుని, నైపుణ్యంగల 'సింఫనీ' గ్రూప్ అందించే సంగీతంలా, ఏవో ధ్వనులు. జాగ్రత్తగా వింటే దాంట్లోనే సంగీతం వినిపిస్తుంది.

మధ్యలో రేణుకా సరస్సులో కప్పలేమో— గురుకురు అన్న శబ్ద సహకారం అందిస్తున్నాయి.

ఆ రాత్రి గాఢంగా నిద్రపోయాను.

"టక్..టక్..." తలుపు మీద చప్పుడు.

నిద్ర కళ్ళతో తలుపుతీసాను.

ఎదురుగా బాబాయి. బెడ్ రూం కాంతిలో చూసాను. ప్రాణాలు తియ్యడానికి బయలుదేరిన యమకింకరుడిలా వున్నాడు.

"ఒరే—పరశురాం! ఈ పిస్టల్ తీసుకుని మీ పిన్నిని చంపేయరా!—" అని నా చేతిలో పిస్తోలు పెట్టి వెళ్ళిపోయాడు.

నేను బాబాయి వెనకాలే వెళ్ళాను.

పిన్ని నిద్రపోతూవుంది అమాయకంగా!

బాబాయి నడిగాను— "పిన్నిని ఎందుకు చంపాలి?"

"ఒరే! పదే పదే గుర్తుకు చెయ్యకురా! శేషాద్రి అని నా రెజిమెంటులో లెఫ్టినెంట్— నాకన్నా యువకుడు— అందగాడు— ఇది వాడితో సంబంధం పెట్టుకుంది—"

పిన్ని, అమెరికన్ జార్జెటు చీరలో అందంగా వుంది. నీలం పూల చీరె. పెద్ద పెద్ద పూలు—



## గ్లామర్ డాల్

'జంటిల్మన్' చిత్రంలో అందాలు చూపించి అందరి కళ్లల్లో పడిన శుభశ్రీ మాలాశ్రీకంటే ఒక ఆకు ఎక్కువే చదివింది. తనెక్కడున్నా తన ఎదురుగా ఎంత సీనియర్ నటీనటులున్నా జాలీగా పలకరించి కలిసిపోయే తెలివితేటలు శుభశ్రీలో వున్నాయండీ. షివిల్ కమ్ అప్" అంటుంది మాలాశ్రీ.

రెండు తెలుగు సినిమాల్లోను వరుసగా బుక్ అవుతున్న శుభశ్రీ మరో గ్లామర్ డాల్ అవుతుంది!— సాయిరాం

ఇప్పుడు నాకామె నిద్రపోతున్న నాగుపాములా కనపడుతోంది!

నాలో విచిత్రమైన ఫీలింగ్!

శేషాద్రి అంటే అసూయ!!!

శేషాద్రిట— శేషాద్రి— అంతకన్న మంచి పేరు దొరకలా!

ముందు ఆ వెధవని కాల్చాలి!

** ** **

భళ్ళున తెల్లవారింది. మేమందరమూ స్నానాలు చేసి బయటకు వచ్చాం. పిన్ని ముదురాకు పచ్చ పట్టుచీరె, మందారపువ్వు జాకెట్టు వేసుకుంది. నుదుటన రెండు బొట్లు పెట్టుకుంది. మామూలుగా కన్నా అందంగావుంది.

రేణుకా సరస్సులో వడ్డు దగ్గరే చేపల గుంపులు. ట్రేడ, కార్పులు, గోరామీస్— ఒకటి రెండు రంగుల చేపలు. జనం వాటికి తినుబండారాలు వేస్తున్నారు. పేలాలు, వేరుశనగకాయలు—

సరస్సు దగ్గరగానే ఎన్నోగుళ్ళు. పూజారి శంఖం వూది జనాన్ని ఆహ్వానిస్తున్నాడు. మేము ముగ్గురం గుడికెళ్ళాం. అగరువత్తుల సువాసన, జనం రద్దీలేని గుడి— పూజారి నార్త్ యాసతో చదువుతున్న మంత్రాలు.

మనస్ఫూర్తిగా భగవంతుడిని ప్రార్థించాను— నా పరీక్ష పాస్ కావాలని... అంతకన్న ఓ విద్యార్థికి కావాలసినదేముంది!


మధ్యాహ్నం మళ్ళీ టూరిస్ట్. రెస్టారెంటులో భోజనం. మెనూ కొంచెం మారింది. చపాతీలు లేదా పూరీలు ఛాయిస్. అన్నం వడ్డించాడు. బీన్స్, కొబ్బరికోరు కూర, శ్రీకంఠ్— పెరుగుతో చేసిన స్వీట్—

సాయంత్రం జూ కెళ్ళాం!

ఎక్కడ చూసిన అవే జంతువులు—

ఎలుగుబంటె, అడవి దున్న, లేళ్ళు—జింకలు— ఒక ఏనుగు—

ఏనుగు కళ్ళు మూసుకుని మేత మేస్తూవుంది.






## తిట్టు

"సారాతాగి తిట్టేవాడివి ఇప్పుడు మానేసావా?" అడిగాడు ఓ పెద్దమనిషి.

"సారా మానేసానండి. కానీ తిట్టడం మానలేదు. అప్పుడు ప్రజల్ని తిట్టాను. ఇప్పుడు ప్రభుత్వాన్ని తిడుతున్నాను" బదులిచ్చాడు సూరిగాడు.

—మల్లిపూడి నాగేశ్వరరావు
(కుమారదేవం)

అర్థ నిమీలిత నేత్రాలు చూస్తూవుంటే, తపస్సు చేసే మునీశ్వరుడు గుర్తుకు వస్తున్నాడు.

సాయంత్రం మకాంకు వచ్చేసాం. కొంచెం దూరంలో "లయన్ సఫారి" వుందిట. అక్కడి సింహాలు 'గిర్' అడవులనుంచి తెప్పించి అక్కడ వదిలారట. రేపు పది గంటలకుగాని అవి చూడడం వీలవదంటే ఆ ఆశ వదులుకున్నాం. మర్నాడు ఎనిమిది గంటలకే మా తిరుగు ప్రయాణం.

నాకు సిమ్లా కన్న ఈ 'సిర్‌మూరే' బాగా నచ్చింది.

ఆ రాత్రి భోజనాలయిన తర్వాత నిద్రపోయాను.

"టక్—టక్—" తలుపుమీద చప్పుడు.

బాబాయి తలుపు తడుతున్నాడు.

లేచి తలుపు తీసాను— నిన్నటంత గాఢ నిద్రకాదేమో—తెలివొచ్చింది బాగా—

బాబాయి గదిలోంచి మాటలు—

"యూ డెవిల్— నిన్నిక్కడే 'సిరిమూర్'లో చంపి నేనొక్కడినే వెళ్ళిపోతాను.

"మరి పరశురాం—" వ్యంగ్యంగా పిన్ని.


"ఐ డోన్ట్‌కేర్! — చెప్పు నీకూ ఆ శేషాద్రిగాడికీ వుందా—"

పిన్ని ఏడుస్తూ అంటోంది— "ఎందుకండీ ఈ అనుమానాలు. నేను అందరితో కలివిడిగా వుంటాను— అలా వుండకూడదని ఇప్పుడిప్పుడే తెలుసుకున్నాను. అందుకనే పరశురాంతో కూడా సరిగా మాట్లాడడం లేదు—"

"షటప్— నీకూ— ఆ శేషాద్రికి మధ్య వుందా? నీ వయసుకి వాడైతేనే సరిపోతుంది. వయస్సు మళ్ళిన ఈ మేజర్ కన్నా— వయసులోవున్న లెఫ్టినెంట్ నీకు నచ్చాడా?"

ఇలా అనంతంగా సంభాషణ సాగుతోంది.

నాకు హఠాత్తుగా గుర్తుకొచ్చింది. నిన్న వచ్చింది కలకాదు. నిజంగా బాబాయి నాచేత పిన్నిని కాల్పించాలని చూసాడు. ఆ గాఢ నిద్రలో నేను



## పువ్వులు

"ఏమండీ— ఎదురింటి రామా రావు పెళ్ళాన్ని పువ్వుల్లో పెట్టి పూజిస్తాడు."

"ఛీ పిచ్చి మొఖమా... పోయిన భార్య ఫోటోని పువ్వులతో కాక దేనితో పూజిస్తారని"

—నల్లగోపుల గంగాగౌడ్ (కమాల్ పూర్)

నిజాన్ని కలనీ కలగా పులగం చేసుకుని కన్ఫ్యూజై మళ్ళీ పడుకునుంటాను. ఈ రోజు నాకు నిజంగా మెలకువ వచ్చింది.

విసుగెత్తినట్టుంది పిన్నికి— "అవును— నాకూ ఆ శేషాద్రికి వుంది— చాలా— సంతోషమా— ఏం చేస్తారో చెయ్యండి—"

నేను నిర్ఘాంతపోయాను—

చాలా సేపు నిశ్శబ్దం!

బాబాయి బాగా షాక్ అయినట్టున్నాడు. అతనికి కావాలసిన నిజం దొరికింది. "లేదు— లేదు— అన్నప్పుడు— వేధించాడు— ఇప్పుడు ఏం చెయ్యాలో తెలియనట్టుంది" అనుకున్నాను. మళ్ళీ నాకు నిద్ర ముంచుకొచ్చింది.

తెల్లవారిన తర్వాత తెలిసింది. నా శరీరం నా మెదడు అధీనంలో కాక మరేదో శక్తి వల్ల వెనక్కి వచ్చి, తలుపు మూసి పడుకునుందని. ఇరవై ఒక్క ఏళ్ళ యువకుడికి వుండే అతి నిద్ర నాకూ వుంది.

బాగా ఎండెక్కిపోయింది. నేను లేచేసరికి! టైము ఏడున్నర!

ఎనిమిదికి బయలు దేరాలి!

కంగారు కంగారుగా లేచి తలుపుతీసాను.

మా కాటేజి ముందు పోలీసు జీప్—

బయటకు వచ్చి చూసాను. బాబాయి రూముని ండా పోలీసులు.

నా గుండె ఒక క్షణం ఆగిపోయింది!

ఏమయింది? బాబాయి పిన్నిని కాల్చేసాడా?

కమలాఫలం రంగులో నిండుగా, అందంగా వుండే పిన్నిని నిర్దాక్షిణ్యంగా కాల్చేసాడా?

బాబాయి గదిలోకి వెళ్ళాను...

పిన్ని శవం అక్కడ లేదు...

పోలీసాఫీసర్— హరియానా పోలీసుఫోర్సు— అంటున్నాడు—

"ఆమె తెల్లవారు ఝామునే వెళ్ళిపోయుంటుంది రాత్రి ఘర్షణ అయినదనే చెప్పారుగా— అయితే లేక్‌లో, లేదా సింహాల సఫారి పార్కులో— మేం పరీక్షిస్తాం—"

నెమ్మదిగా పోలీసులు వెళ్ళిపోయారు!

బాబాయి తల పట్టుకుని మంచం మీద కూర్చుని వున్నాడు—

బాబాయి— మా నాన్నకు స్వయాన తమ్ముడు — నాకు సర్వాసహ్యం వేసింది. ఇదేం మేజర్? ఇదేం మనిషి?

రెస్టారెంట్‌కు వెళ్ళి కాఫీ పట్టుకొని ఇచ్చాను— తాగాడు.

మధ్యాహ్నం వరకు పోలీసులు వచ్చారు— లేక్‌లో ఏమీ దొరకలేదు. సఫారీ పార్కులో జనం వెతుకుతున్నారట— మానవ అవశేషాల కోసం.

సాయంత్రం వరకూ ఆ వార్తా వచ్చింది— కొన్ని చీరెముక్కలు దొరికాయి.

అవి పిన్ని ధరించిన చీరె తాలూకు ముక్కలే—

బాబాయి పిచ్చి పట్టిన వాడిలా అయిపోయాడు.

"ఒరే అబ్బాయి! మనం వచ్చిన రోజు రాత్రి నీ చేతిలో తుపాకి పెట్టి— నిన్ను నీ పిన్నిని చంపమన్నాను— నువ్వు ఆ పని చెయ్యలేదు. ప్రమాద వశాత్తు కుర్రాడి చేతిలో తుపాకి పేలి ఆమె చనిపోయిందని నామీద కేసు లేకుండా చేసుకుందామనుకున్నాను. మీ పిన్ని అందగత్తె. అందరితోనూ కలివిడిగా వుంటుంది. చక్కటి పలువరసేమో! తళుక్కుమని నవ్వుతుంది. కళ్ళలో మెరుపు— ఆమె చచ్చిన తర్వాత నాకు అనిపిస్తుంది. నేను ఎంత మూర్ఖుడ్నో!

సింహాల సఫారీలో ప్రవేశించి తనను తాను ఆహుతి చేసుకుంది!

ఈ 'సిర్‌మూర్' సింహాలకు బలి అయిపోయావా రేణుకా!—" బాబాయి ఏడుస్తున్నాడు.

"ఇక ఇక్కడ వుండి చేసేదేముంది— కనీసం శవం కూడా లేదు. దహన సంస్కారానికి— ఢిల్లీ వెళ్ళిపోదాం బాబాయ్—" అన్నాను.

బాబాయ్ ఎన్నో లంఖణాలు చేసిన వాడిలా అయిపోయాడు.

"బాబాయ్! ఈపళంగా పిన్ని వస్తే ఏం చేస్తావ్?" అడిగాన్నేను. కుర్రవెధవ ఇమెచ్యూర్ ఆలోచనలా అది.

"నిజంగా! అంత అదృష్టమా!! ఇక జన్మలో వదలను. దేవతలా చూసుకుంటాను—" బాబాయి కళ్ళల్లో మెరుపు—

నేను పేలవంగా నవ్వి అన్నాను— "ఎన్నో ఏళ్ళు గతించిపోయినవి కానీ, శ్మశాన స్థలిన్ కన్నులు మోడ్చిన మంద భాగ్యరాలు ఒకతయినా లేచి వచ్చిందా— నాకు బాగా గుర్తు—నా ఎనిమిదేళ్ళప్పుడే మా అమ్మపోయింది. రేణుక పిన్నిలాగే అందంగా వుండేది అమ్మ— నేనామె కొంగుపట్టుకునే వుండేవాడ్ని— ఆమె మళ్ళీ లేచి వచ్చిందా ఆ శ్మశానం నుంచి సింహాల కడుపులో ఎప్పుడో జీర్ణమైవుంటుంది—పిన్ని—" అన్నాను.

బాబాయికి పోలీస్ క్లియరెన్సు దొరికింది. ప్రొవిజనల్ డెత్ సర్టిఫికేట్ దొరికింది.

మేమిద్దం జీపులో ఢిల్లీ బయలుదేరాం. జీపు వేగంగా కొండదిగుతోంది.

సకేటి గ్రామం దగ్గర "ఫాసిల్ పార్క్!" ప్రీ హిస్టారిక్ ఏనిమల్స్ ఫాసిల్స్ ఇక్కడ దొరికాయట—

జీపు ఆగడం చూసి చిరాగ్గా అన్నాడు బాబాయి — "ఇంకా టూరిజమేనా—"

"ఇక్కడ ఇరవై వేల సంవత్సరాల చరిత్రకు సంబంధించిన అవశేషాలున్నాయి." అని నేను జీపు దిగాను... నెమ్మదిగా చెట్లలోకి నడిచాను.

"పుత్తర్! ఆప్ కా 'మా' యహాహై—" పూజారి మాటలు నెమ్మదిగా వినపడ్డాయి.

"అక్కడ పిన్నివుంది— వాడిపోయినా అందంగా







### అర్చనపోజ్

'అర్చన'కి ఊహించని విధంగా రెండు సార్లు ఊర్వశి అవార్డులిచ్చేసరికి. అసలు భూమీ ఆకాశం కనిపించకుండా పోయింది! భారత్ బంద్ చిత్రంలో ప్రొడ్యూసర్‌తో గొడవపడిన అర్చనకు రెండు సంవత్సరాలు అసలు చిత్రాలు లేకుండా గోళ్ళుగిల్లుతూ కూర్చుంది. హీరోయిన్ వేషాలు, గ్లామర్ వేషాలు తప్ప మిగతా వేషాలు వేయను అని భీష్మించుకూర్చున్న అర్చనకు తప్పనిసరిగా 'పచ్చతోరణం' చిత్రంలో వదినగారి పాత్ర వేయాల్సి వచ్చింది. మునుపటి పోజు లేదు. —సాయిరాం



# కార్టూన్స్ వేయడం ఎలా? 78

## *సత్యమూర్తి సలహాలు





బి.వి. సత్యమూర్తి, శ్రీ సత్యసాయి డిజైనింగ్ స్టూడియోస్

11-4-661, రెడ్‌హిల్స్, హైదరాబాద్-500 004.




భక్తి

"మా ఆఫీసర్ వారానికోసారి తిరుపతి వెళ్తాడు"

"భక్తుడన్నమాట"

"కాదు. అత్తారివూరు తిరుపతి"

"ఆ..."

—పద్మశ్రీ (నాగారం)

వుంది. కొంచెం వడలిన రోజా పువ్వులా—

ఉద్వేగంగా అన్నాను— "పిన్నీ! నిన్నూ అమ్మా అని పిలవచ్చా! వయస్సులో కొంచెం పెద్దనే— నీ కొడుగ్గా—" నా కళ్ళలో నీళ్ళు.

గుడికెళ్ళి వచ్చిన తర్వాత పిన్నిని నేనే అడిగాను. పిన్ని ముందు చెప్పలేదు— ఆ రాత్రి తుపాకి ఇచ్చి బాబాయి తన్ని కాల్చమన్నాడని, చెప్పాక అప్పుడు చెప్పింది.

"నన్ను పరాయివాడిగా చూస్తున్నావా పిన్నీ— మా అమ్మ నా ఎనిమిదేళ్ళకే పోయింది. నీలాగే ఎంతో అందంగా వుండేది.

అప్పుడే అడిగాను ఆమెను పర్మిషన్!

"నిన్ను అమ్మా! అని పిలుస్తాను—" అని.

ఆ. తర్వాత మేమిద్దరం ఒక యోచన చేసాం. గుడి పూజారికి మా యోచన చెప్పాం. ఆ 'సంత్' ఒక మంచి పని గురించి ఎంతయినా చేస్తానన్నాడు.

"పూర్వం జమదగ్ని తన భార్య శీలం శంకించి, రేణుకను వధించమని కొడుకులందరికీ చెబుతాడు — ఎవరూ వినరు ఒక్క పరశురాముడు తప్ప. మిగిలిన కొడుకులను శపిస్తాడు. పరశురాముడు కన్నీళ్ళతో తల్లిని తన గొడ్డలికి ఆహుతి చేస్తాడు. ప్రసన్నుడయిన జమదగ్ని వరం కోరుకోమంటే, తల్లినే బ్రతికించమని కోరతాడు— ఆ పురాణ కథకు గుర్తుగానే 'సిరిమూర్'లోని ఈ రేణుకా సరస్సు.

ఇప్పుడటువంటి సమస్యే ఎదురయింది. మూర్ఖత్వపు పొరలు కమ్మిన మీ చాచాకు పశ్చాత్తాపం కలగాలంటే మవ్వేం చెప్పినా చేస్తాను—" అన్నాడా సంత్.

పిన్ని ఆ రాత్రే 'సంత్'తో ఫాజిల్ పార్కు దగ్గరలోవున్న 'కాలా అంబె' గ్రామానికి వచ్చేసింది. అనసూయలాంటి ఆ 'సంత్' భార్య పిన్నిని తన దగ్గరుంచుకుంది— పిన్ని చీరె ముక్కలు సఫారీ పార్కులో దొరకడం ఈ యోచనలో భాగమే.

అప్పుడు చూసాను పిన్ని కళ్ళలో మల్లెపూలలాంటి అశ్రుకణాలు. "బాబూ! నీలాటి కొడుకుంటే అదే జన్మకు పదివేలు—" ఆమెలో మాతృహృదయం పెల్లుబికింది.

ఆమె చల్లని ఒడిలో అలా ఎంత సేపున్నానో నాకే తెలియదు—

*